# ది గోస్ట్

## వీరపల్లి వీణావాణి

ఘల్... ఘల్... ఘల్... ఎక్కడో దూరంగా కాలి అందెల చప్పుడులాంటి ధ్వని... సుషుప్తి సాగరంలోకి జారిపోయి రంగురంగుల స్వప్నాల తెప్పల మీద తేలిపోతున్న దస్తగిరికి హఠాత్తుగా మెలకువ వచ్చింది. తనకు ఇందాకా కలలో మువ్వల చప్పుడు వినిపించిందేమిటి? అనుకుంటూ కలను గుర్తుకు తెచ్చుకోసాగాడతడు.

పరుపు మీది నుండి లేచి కూర్చుని, తలగడ దగ్గరున్న సిగరెట్ పాకెట్‌ను అందుకుని, ఓ సిగరెట్ తీసి నోట్లో పెట్టుకున్నాడతడు. రేడియం వున్న తన ఎడం చేతి గడియారం వేసి చూశాడు దస్తగిరి. సరిగ్గా... రాత్రి రెండు గంటలవుతోంది. చేత్తో మెల్లగా తడిమి... తలగడ దగ్గరే వున్న అగ్గిపెట్టెను కూడా అందుకుని పుల్ల తీశాడు దస్తగిరి.

అగ్గిపుల్ల వెలిగించబోయిన అతడు హఠాత్తుగా ఆగి.... చెవులను రిక్కించి జాగ్రత్తగా విన్నాడు. ఘల్... ఘల్... ఘల్... అంటూ మళ్ళీ అదే చప్పుడు. అవునవును... తను రెండు క్షణాల క్రితం విన్నది అదే... అదే చప్పుడు. అయితే తను ఇందాకా ఆ చప్పుడు విన్నది కలలోకాదని ఇలలోనేనని గ్రహించడానికి దస్తగిరికి ఎంతోసేపు పట్టలేదు.

ఎక్కడో దూరం నుండి వినిపిస్తూవున్న ఆ చప్పుడు... క్షణక్షణానికీ దగ్గర పడుతూ వుంది. అన్ని వేపులా అల్లుకుపోయిన నిశ్శబ్దం మీద.... ఆ చప్పుడు కత్తిపోట్లలా దిగబడుతోంది. ఇంతరాత్రి వేళ... ఈ యూనివర్సిటీ మెన్స్ హాస్టల్ పరిసరాలలో ఆడదాని కాలి అందెల చప్పుడు ఇలా వినిపించడమేమిటి? చిత్రంగా వుందే!

హాస్టల్ బిల్డింగ్ మీద ఒంటరిగా కూర్చున్న దస్తగిరి తలతిప్పి ఓసారి పరిసరాలను కలయచూశాడు. అది అమావాస్య వెళ్ళిన మరునటి రోజు రాత్రి... భూమ్యాకాశాల మధ్య దట్టంగా కాటుక పులిమేసినట్టుగా కారు చీకటి... కన్నూ కన్నూ పొడుచుకుని పరిశీలనగా చూసినప్పటికీ ఏమీ కానరాని కటిక చీకటి.... కసిలాంటి చీకటి.

దూరంగా వున్న పట్టణం నిద్రాదేవి ఒడిలో తూగుతూవుంది. హాస్టల్ చుట్టూ ఏపుగా పెరిగివున్న యూకలిప్టస్ చెట్లు చలనం లేకుండా సమాధి అవస్థలో నిమగ్నమైపోయిన ఋషి సమూహంలా వున్నాయి. నిశ్శబ్దపు పొరలను అప్పుడప్పుడు ఛేదిస్తున్నట్టుగా... ఆ చెట్లలో కూర్చున్న ఒక గుడ్లగూబ వుండి వుండి లయబద్ధంగా అరుస్తూ వుంది.

దగ్గర పడుతున్న కాలి అందెల చప్పుడు... దానితో శృతి కలుపుతూ గుడ్లగూబ అరుపు... ఈ మిశ్రమ ధ్వని తరంగాలు క్రమంగా దస్తగిరి గుండెల్లో పట్టాలను నిర్మించి... భయమనే రైలుబండిని నడిపించసాగాయి. భయానికి సంబంధించిన భావన పిరికివాడి గుండె వేగాన్ని హెచ్చింపచేస్తుంది. ఊపిరి సలుపు కోలేనంతగా మనిషిని తీవ్రంగా అది ఊపేస్తుంది.

కొంపదీసి... ఆ చప్పుడు... ఆ అమ్మాయి కాలి అందెల చప్పుడు కాదుగదా. ఆ అమ్మాయి ప్రేతాత్మ తిన్నగా తనకేసి రావడం లేదుగదా. ఘల్... ఘల్... ఘల్... అవును సందేహం లేదు. అది... నిజంగా ఆ చప్పుడు లాగే వుంది. అయ్యో! ఇదేమిటి! ఆ గజ్జెల గుర్రం చూపు తనమీద పడింది? తనేం పాపం చేశాడని?

యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ దగ్గర కాస్త దక్షిణంగా ఉమెన్స్ హాస్టలుంది. యూనివర్సిటీ స్థాపించిన తొలి రోజుల్లో అక్కడ అమ్మాయిలకి ఒకే హాస్టలుండేది. ఇప్పుడా హాస్టల్‌ని ఓల్డ్ బ్లాక్ అని పిలుస్తారు. ఆ ఓల్డ్ బ్లాక్ పక్కనే రెండేళ్ళ క్రితం అమ్మాయిల కోసం మరో హాస్టల్ కట్టారు. దానిని న్యూబ్లాక్ అంటారు.

ఈ న్యూబ్లాక్ కట్టకముందు... ఓల్డ్ బ్లాకొక్కటే వున్నప్పుడు ఆ బ్లాక్‌లో ఓ సంఘటన జరిగింది. ఆ బ్లాక్‌లోని ఓ కార్నర్ రూంలో అయిదుగురు అమ్మాయిలుంటూ చదువుకునేవాళ్లు. అప్పట్లో ఉమెన్స్ హాస్టల్లోని గదుల్లో ఫ్యాన్స్ వుండేవికావు. అది కార్నర్ రూం కావడంచేత అందులోకి మంచిగాలీ వెలుతురూ బాగా వచ్చేవి.

కిటికీలతో పాటు ఆ గది గోడలకు కాస్త పైభాగంలో వెంటిలేటర్స్ కూడా వున్నాయి. ఆ వెంటిలేటర్స్‌కి ఇనుప ఊచలు అమర్చబడి వున్నాయి. ఆ ఊచల్ని అక్కడ అమర్చిన వాళ్లెవరూ.... భావికాలంలో ఒక అమ్మాయి ప్రాణాల్ని తియ్యడానికి ఆ ఊచలు చక్కగా ఉపయోగపడగలవని బహుశా ఊహించి వుండక పోవచ్చు.

ఆ కార్నర్ రూంలో వుంటున్న అమ్మాయిల్లో ఓ అమ్మాయి ఓ రోజు వెంటిలేటర్స్‌కి అమర్చిన ఇనుప ఊచలకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కారణం ఏమిటో ఎవరికి తెలియదు. చనిపోయిన ఆ అమ్మాయి కాళ్ళకి ఎప్పుడూ వెండి గజ్జెలుండేవి. అందుకని యూనివర్సిటీలో ఆ అమ్మాయికి 'గజ్జెల గుర్రం' అని నిక్‌నేం వుండేది.


ఆ గదిలో ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకున్న తర్వాత... అందులో వుండడానికి భయంవేసి మిగిలిన అమ్మాయిలు ఆ గదిని వెంటనే ఖాళీ చేశారు. హాస్టల్ వార్డెన్ ఆ గదిని ఎవరికి అలాట్‌చేసినా... అందులోకి వెళ్ళడానికి ఎవరూ సాహసించే వాళ్ళుకాదు. అందుకే ఆ గది కొన్ని సంవత్సరాల వరకు మూతపడి పోవలసి వచ్చింది.

ఆత్మహత్య చేసుకోవడంవల్ల ఆ అమ్మాయి ప్రేతాత్మ ఆ యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికీ సంచరిస్తూ వుందని ఆ యూనివర్సిటీలో కొంతమంది చెప్పుకుంటూ వుంటారు. అంతేకాకుండా ఆ అమ్మాయి పాదాలకుండే గజ్జెల చప్పుడు ఒక్కోసారి రాత్రిపూట ఘల్... ఘల్... మంటూ స్పష్టంగా వినిపిస్తుందని కూడా కొందరు చెప్పుకుంటూ వుంటారు.

యేడాది క్రితం యూనివర్సిటీలో దస్తగిరి ఎం.ఏ జాయినైనప్పుడు... ఈ సంఘటన గురించి ఎవరో అతన్తో చెప్పడం జరిగింది. దేవుడు, దయ్యాలు, అతీంద్రియ శక్తులకు సంబంధించి దస్తగిరికి బలమైన

### కథ వెనుక కథ

యూనివర్సిటీలో నేను ఎం.ఏ ఫైనలియర్ చదివే రోజుల్లో ఒకానొక తమాషా సంఘటన జరగడం సంభవించింది. ఆ సంఘటన నా స్మృతిపథంలో మెదిలినప్పుడల్లా నాలో నేనే నవ్వుకుంటుంటాను. నాతో పరిచయమైన వాళ్ళందరితోనూ ఈ సంఘటన గురించి చెప్పినప్పుడు నాతోపాటు వాళ్లూ నవ్వుకున్నారు. ఆంధ్రభూమిలో ప్రతివారం 'కథవెనుక కథ' అనే శీర్షిక క్రింద వాస్తవిక జీవితానికి సంబంధించిన సంఘటనల ప్రేరణతో వ్రాయబడ్డ కథల్ని ప్రచురించడం చూస్తున్నాను. ఆ కథల్ని చూశాక యూనివర్సిటీలో జరిగిన ఆ సంఘటనను బ్యాక్‌గ్రౌండ్‌గా చేసుకుని ఓ కథ రాసి 'కథవెనుక కథ' శీర్షికకు పంపితే బాగుండునని పించింది. మా జవహర్ భారతి కాలేజ్‌లో నాతోపాటు లెక్చరర్‌గా పనిచేస్తున్న మా కొలీగ్ కె. రాధాకృష్ణమూర్తిగారు ఈ కథ రాయమని నన్ను ప్రోత్సహించి... ఈ కథకి 'ది గోస్ట్' అనే పేరు కూడా సూచించారు. *



విశ్వాసాలున్నాయి. కనుక యూనివర్సిటీ ఆవరణంలో ఆ అమ్మాయి ప్రేతాత్మ సంచార విషయాన్ని అతడు కొట్టిపారెయ్య లేకపోయాడు.

యూనివర్సిటీ మెన్స్ హాస్టల్ గదుల్లో ఫ్యాన్స్ వున్నప్పటికీ వేసవి కాలంలో చాలా మంది అబ్బాయిలు పరుపులు తీసుకుని, రూమ్స్ లాక్ చేసి హాస్టల్ బిల్డింగ్ పైకి వెళ్ళి ఓపెన్ ప్లేస్‌లో పడుకుంటూ వుంటారు. చుట్టూ యూకలిప్టస్ చెట్లుండడం చేత... చల్లగాలి వస్తుందని నిద్రహాయిగా పడుతుందని వాళ్ళందరి అభిప్రాయం.

దస్తగిరి కూడా ఆ ఓపెన్ ప్లేస్‌లో చాలాసార్లు రాత్రుల్లో పడుకున్నాడు. అయితే ఏనాడూ అతనికి ఇలా గజ్జెల శబ్దం విన్పించలేదు. అవాళ రాత్రి పదకొండు ప్రాంతంలో కొద్దిగా చినుకులు పడడంవల్ల ఆ ఓపెన్‌ప్లేస్‌లో పడుకున్న వాళ్లంతా తమ రూమ్స్‌లోకి వెళ్ళిపోయారు. ఆ వర్షం గట్టిగా కురవదని ఊహించి అక్కడే వుండిపోయాడు దస్తగిరి.

"ఘల్... ఘల్... ఘల్..." — ఆ గజ్జెల శబ్దం

క్రమంగా తనకు దగ్గరైపోతూ వుంది... "వువూ... వువూ..." చెట్టు మీది గుడ్లగూబ అరుపు రామరామా తీవ్రమైపోతూ వుంది. దస్తగిరిలోని పిరికితనం... ప్రవాహంలా వేగంగా పుంజుకుంటూ వుంది. ఉధృతమైన గాలికి అడవిలోని వెదురు పొదల భయంతో అతని గుండె ఊగిపోతూ వుంది.

హాస్టల్ గదిలో కూర్చుని గతంలో తన మిత్రులు దయ్యాల గురించి చేసిన చర్చలు, దయ్యాలున్నాయని చెప్పడానికి ఉదహరించిన దృష్టాంతాలు ఒక్కొక్కటే దస్తగిరి బుర్రలో వేగంగా గ్లోబుల్లా పరిభ్రమించసాగాయి. ఆ గజ్జెల చప్పుడు దగ్గరయ్యే కొద్దీ.... అతని రక్తనాళాల్లో నెత్తురుతో పాటు భీతికూడా ప్రసరించడం ప్రారంభమైంది.

దస్తగిరి నోట్లో తడి ఆరిపోతూ ఉంది. అతని వెంట్రుకలు నిక్కబొడుచుకున్నాయి. ఒళ్లంతా చెమటలు పడుతున్నాయి. మంచుకొండల నడుమ నిలబడ్డ మనిషిలా దస్తగిరి శరీరం వణికిపోతూ వుంది. భయం మనిషిని మానసికంగా క్షణంలో చంపెయ్యగలదు.

ఘల్... ఘల్... ఘల్... అదిగో అదిగో ఆ దయ్యం తన దగ్గరికి వచ్చేస్తోంది. అయ్యో! తను ఇక్కడ ఒంటరిగా వుండకుండా వుంటే ఎంతో బాగుండేది. తననిలా ఒంటరిగా పట్టుకోవడం కోసం ఎన్నాళ్ల నుండి ఎదురుచూసిందో ఇది! ఆడ దయ్యాలు సాధారణంగా మగవాళ్లనే పట్టుకుంటాయంటారు. ఇప్పుడు తన గతేం కాను? ఏమిటి చెయ్యడం? ఎలా తప్పించుకోవడం? అదిగో వచ్చేస్తోంది. అయ్యో! శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం...

ఆ దండకం అంతకు మించి తన నోటికి రాకపోవడం చేత... చదివిన పంక్తినే పదేపదే చదువుకుంటూ మెల్లగా పైకి లేచి నిలబడ్డాడు దస్తగిరి. యూకలిప్టస్ చెట్ల మధ్య ఏదో ఆకారం కొద్దిగా కదిలినట్లు అనిపించడంతో... అతని పెదవులు దండకం పంక్తిని పఠించడం మాని హఠాత్తుగా అరల్డయిట్‌తో అతికించినట్లు బిగుసుకుపోయాయి.

సరిగ్గా అదే క్షణంలో... యూకలిప్టస్ చెట్లలో టపటపమంటూ భయంకరమైన చప్పుడు వినిపించింది. తన నరాల్లో రక్త ప్రసరణ క్షణకాలం స్తంభించిపోయినట్టు దస్తగిరి కనిపించింది. ఆకస్మాత్తుగా గండిపడిన తటాక జలప్రవాహంలా అతని గుండెల్లోంచి భయం దూసుకువచ్చింది. అంతే.... దస్తగిరి రేస్‌హార్స్‌లా పరుగుతీశాడు.

"ఒరేయ్ అంజీ! అంజీ!" తన గది ముందు నిలబడి తలుపుమీద దబదబా బాదుతూ తన రూంమేట్ ఆంజనేయుల్ని గట్టిగా పిలిచాడు దస్తగిరి. గాఢంగా నిద్రపోతున్న ఆంజనేయులు లేచి గదిలో లైట్‌వేసి, తలుపు తీసి, దస్తగిరి ముఖంకేసి పరిశీలనగా చూశాడు.

"ఏమిట్రా దస్తగిరీ అలా వణికిపోతున్నావ్?"

"మరి... గోస్ట్... అదే బాసూ! దయ్యం... దయ్యం...." దస్తగిరి నోరు సరిగ్గా ఆడలేక తడబడుతోంది.

"దయ్యమేమిట్రా నీ బొంద?"

"అదే బాసూ! ప్రేతాత్మ. దాని గజ్జెల చప్పుడు" అంటూ తను విన్న చప్పుడు గురించి చెప్పాడు దస్తగిరి.

"అదే పనిగా దెయ్యాల నవలల్ని అద్దెకు తెచ్చి చదవకురా బాబూ అంటే విన్నావా? ఇప్పుడు చూడూ నిద్రలో కూడా నీకు అవే కలవరింతలు" అంటూ నవ్వేశాడు ఆంజనేయులు.

"నేనూ మొదట్లో కలే అనుకున్నాను బాసూ! కానీ నిద్రనుండి మేల్కొని.... ఆ ప్రేతాత్మ కాళ్ల వెండి గజ్జెల శబ్దం స్పష్టంగా విన్నాను."

"ఏమిటీ వెండి గజ్జెలే! ఆ ప్రేతాత్మని గట్టిగా పట్టుకుని పడేసి వెండి గజ్జెల్ని కాస్త పీక్కోలేకపోయావా? వాటిని మన క్లాస్‌మేట్ లలితకి ఇచ్చివుంటే కనీసం నిన్ను వారం రోజులు ప్రేమించి వుండేది. విశ్వప్రేయసి



## పొరబాటు

"మొన్న నువ్ రాసిన కథకు పొరపాట్న వేరేవాళ్ళ పేరు పడిందికదా దాన్ని గురించేమైనా ఉత్తరం రాశావా పత్రికావాళ్ళకి"

"ఆ. రాసాను. నే రాసిన ఉత్తరం ఇంకొకరు రాసినట్లుగా అచ్చయింది."

—దుర్గాశేఖర్
(తగరపువలస)

లలితతో లవ్‌ఛాన్స్‌ను పోగొట్టుకున్నావురా."

"నన్ను చూస్తే నీకు వేళాకోళంగా అనిపిస్తుందా?" కాస్త సీరియస్‌గా ముఖంపెట్టి అన్నాడు దస్తగిరి.

"ఇంకోటి కూడా అనిపిస్తుంది. ఏమిటంటే అఖిల భారతీయ పిరికివాళ్ల సంఘం అనేదాన్ని ఎవరైనా స్థాపించగలిగితే, ఆ సంఘానికి ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవంగా ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడడానికి అవసరమైన అర్హతలన్నీ నీలో పుష్కలంగా వున్నాయనిపిస్తుంది. అది సరేగానీ... ఇంతకూ నీ పరుపేది?" అడిగాడు ఆంజనేయులు.

"ఆ చప్పుడు వినగానే నాకు భయమేసింది. అందుకని పరుపును అక్కడే వదిలేసి పరుగెత్తుకుంటూ వచ్చేశాను బాసూ!" తన పరిస్థితి గురించి వివరించాడు దస్తగిరి.

"నయం... బెదిరిపోయి హాస్టల్ మీది నుండి కిందికి దూకెయ్యలేదు. దూకివుంటే.... ఏ పార్టుకు ఆ పార్టు సెపరేట్ అయిపోయి వుండేది. సరే... వెళ్ళి నీ పరుపును తీసుకురా" ఆంజనేయులన్నాడు.

"అమ్మో! నే వెళ్లను నాకు భయం."

"నేను తోడు వస్తాను పద."

"ఊహూ... నేరాను" దస్తగిరి ఒప్పుకోలేదు.

"ఒరేయ్! నా పేరు ఆంజనేయులు. దయ్యాలూ, భూతాలు నా ఛాయలకు రావు. ముందు నువ్ పద."

"నేను రాను బాసూ! నాకు భయం."

"సరే. రూంలోనే తగలడు. పరుపును నేను తీసుకొస్తాను" అంటూ రెండు నిముషాల్లో హాస్టల్ మీదికి వెళ్ళి ఆ పరుపును తీసుకుని తిరిగి గదిలోకొచ్చాడు ఆంజనేయులు.

మరుసటి రోజు ఉదయం... దస్తగిరి నిద్ర లేవడంతోటే... రాత్రి తను విన్న ఆ గజ్జెల చప్పుడు గురించి ఆంజనేయులుతో మళ్ళీ వివరంగా చెప్పడం ప్రారంభించాడు.

అతీంద్రియ శక్తులు మొదలైన వాటికి సంబంధించి ఆంజనేయులుకు ఏ మాత్రం నమ్మకాలు లేవు. అందుకే దస్తగిరి చెప్పిన ఆ ప్రేతాత్మ విషయాన్ని అతడు తేలికగా కొట్టిపారేశాడు.

"ఇక్కడ కబుర్లు చెప్పడం కాదు. నీకు ధైర్యమే వుంటే... రాత్రికి ఒంటరిగా హాస్టల్ మీద పడుకుని రెండు గంటలవరకు మేల్కొని వుండు. అప్పుడు నీకే

## ఆంధ్రభూమి పాఠకులకు
## గాంధిటెక్స్ టేలంట్ కాంటెస్ట్

### మొదటి వారం పజిల్ ఫలితాలు

ఈ వారం టాలెంట్ కాంటెస్ట్‌లో ఆల్ కరెక్ట్ కూపన్‌లు మొత్తం నలభై. కాస్టన్ బావున్న పది కూపన్లను బహుమతికి ఎంచుకున్నాం. వీరందరికీ గాంధిటెక్స్ కాటన్ శారీస్ పంపిస్తున్నాం.

విజేతలు: 1. డి.బాలాత్రిపురసుందరి (సర్పవరం మండలం) 2. ఎ.ప్రభాకరరావు (గుంటూరు) 3. వి.నర్సింహం (హన్మకొండ) 4. పి.వెంకట సుబ్బారావు (పొదూరు) 5. పి.భానురేఖ (శనివారపేట) 6. శ్రీమతి ఎ.శివ పార్వతి (విజయవాడ) 7. పి.వి.వి. సత్యనారాయణ (చల్లపల్లి) 8. ఎస్.హెచ్. నాగభూషణరెడ్డి (నాగార్జునసాగర్) 9. డా.కె.జి. జయరామిరెడ్డి (కర్నూలు) 10. ఇ.టి. రామారావు (శ్రీహరికోట)

సొల్యూషన్: 1. తలవాకిలి 2. నివాసము 3. రూలు 4. సర్కారు 5. మరువము 6. సాక్షి 7. అంతరాయము 8. గృహిణి 9. ఇలవేల్పు 10. కుటీరము

(గాంధిటెక్స్ పజిల్ రెండవ వారం ఫలితాలు వచ్చేవారం)



**నిజం**

"మా ఆవిడ నేనేం చెప్తే అది వింటుందిరా." గర్వంగా చెప్పాడు ముకుందం.

"ఏం చెప్తావ్? ఏం వింటు ంది" ఫ్రెండ్ అడిగాడు.

"నువ్వు నవల చదువుకో నేన ంట చేస్తానంటా" వెంటనే చెప్పాడు. —మన్నవ సుధాకర్ (విజయవాడ)

తెలుస్తుంది" అన్నాడు దస్తగిరి.

"సరే అదీ తేలిపోవాలి. నాతో పాటు రాత్రికి నువ్వూ హాస్టల్ మీద నా పక్కనే పడుకోవాలి."

"ఏం! నీకొక్కడికి భయమా?"

"భయం కోసం కాదు నిన్ను నాతోపాటు పక్కనే పడుకోమంటున్నది. ప్రేతాత్మ గజ్జెల చప్పుడన్నావు చూడూ.... అది కేవలం నీ భ్రాంతి మాత్రమేనని నీకు తెలియచెప్పడం కోసం."

"ఇదొక స్టంటా?" నవ్వాడు దస్తగిరి.

"ఇందాకా నువ్ చెప్పిందే గొప్పస్టంటు."

"ఆల్‌రైట్. ఎంత భయమైనా సరే... నాది భ్రాంతి కాదని... ప్రేతాత్మ విషయం సత్యమేనని నిన్ను నమ్మించడం కోసమైనా రాత్రికి నేను హాస్టల్ పైన నీ పక్కనే పడుకుంటాను. బి.రెడీ" అన్నాడు దస్తగిరి.

ఆ రాత్రి... హాస్టల్ పైన ఓపెన్ ప్లేస్‌లో దస్తగిరి ఆంజనేయులు పక్కపక్కనే పరుపులేసుకుని పడుకున్నారు. దస్తగిరికి పడుకున్నప్పటి నుండి బితుకు బితుకు మంటూనే వుంది.

ఆంజనేయులు హేతువాది కాదు. అయినా చిన్నతనం నుండి ఎందుకో అతనికి దేవుడూ దయ్యాలపట్ల బొత్తిగా నమ్మకాలు లేవు. అవి కేవలం భ్రమలేనని అతని ఉద్దేశ్యం.

నిముషాలు దొర్లిపోతూ వున్నాయి. రెండు గంటల వ రకు మెలకువతో వుండడంకోసం... దస్తగిరి ఆంజనేయులు సిగరెట్లను విరివిగా తగలేస్తూ కబుర్లు చెప్పుకోసాగారు.

హాస్టల్ గదుల్లో లైట్లన్నీ ఆరిపోయాయి. అందరూ నిద్రలోకి జారిపోయారు. ఆ పరిసర ప్రాంతాల్ని ఏకఛ్రత్రాధిపత్యంగా నిశ్శబ్దం ఏలుతోంది. టైం ఒకటిన్నర దాటింది.

దస్తగిరి మాట్లాడడం మానేసి కొద్దిగా జరిగి పడుకున్నాడు. ఉరిశిక్ష అమలు పరచబడే క్షణాలు దగ్గర పడుతున్నట్టుగా దస్తగిరి గుండెల్లో తీవ్రమైన అలజడి... ఆందోళన.

ప్రతి అయిదు నిముషాలకొక పర్యాయం తన రిస్ట్‌వాచ్‌లో టైం చూసుకుంటున్నాడు దస్తగిరి. దూరంగా ఎక్కడో నక్కల ఈళలు... రెండుగంటలకు సరిగ్గా రెండు నిముషాలుంది.

ఘల్... ఘల్... ఘల్..

అదే చప్పుడు. దస్తగిరి అదిరిపడి, మెల్లగా జరిగి ఆంజనేయులుకు అతుక్కుపోయాడు. 'బాసూ! అదిగో... అదిగో గజ్జెల శబ్దం... విన్పించడం లేదూ?' చెవిలో చెప్పాడు దస్తగిరి.

నిజమే... అందెల చప్పుడు.

ఆంజనేయులు చటుక్కున పరుపుమీది నుండి లేచి కూర్చుని జాగ్రత్తగా వినసాగాడు. ఆ గజ్జెల చప్పుడు క్రమంగా హాస్టల్ బిల్డింగ్‌కు దగ్గర పడుతూవుంది.

దస్తగిరి చెప్పింది వాస్తవమే. ఇంతరాత్రి వేళ... ఈ పరిసరాల్లో ఆడదాని కాలి అందెలచప్పుడు విన్పించడం ఆశ్చర్యమే. అయితే... ప్రేతాత్మల విషయం నిజమేనా?

నమ్మకానికీ అపనమ్మకానికీ నడుమ ఆంజనేయులు గుండెల్లో నీలి నీడలు పారాడుతున్నాయి. అతని బుర్రలో ఆలోచనలు పరస్పరం సంగ్రామం సాగిస్తున్నాయి.

ఆ చప్పుడు... క్రమంగా ఉమెన్స్ హాస్టల్ వేపు వెళ్ళిపోతూ వుంది. "బాసూ! నాకు భయంగా వుంది. పైకి లే వెళ్ళి పోదాం' అంటూ దస్తగిరి బలవంతం చెయ్యడంతో ఆంజనేయులు పైకి లేచాడు.

"కామినీ పిశాచం అంటారే... అది ఇదే. మనిద్దరిలో ఏ ఒక్కరైనా ఒంటరిగా దొరికుంటే మన చాప్టర్ క్లోజ్. చూశావా అది ఉమెన్స్ హాస్టల్‌వైపు వెళ్లింది. ఓల్డ్‌బ్లాక్‌లో ఎప్పుడో ఆత్మహత్య చేసుకున్న ఆ అమ్మాయి ఆత్మ అది. ఇప్పుడు చెప్పు... దెయ్యాలు లేవూ?" దస్తగిరి ప్రశ్నకు సమాధానం చెప్పక మౌనం వ హించాడు ఆంజనేయులు.

మరుసటి రోజు ఉదయం... తనపక్క గదిలో వుంటున్న మూర్తి, సూర్యం, రవి, రాజారాంలతో తను విన్న అందెల చప్పుడు గురించి చెప్పాడు ఆంజనేయులు. వాళ్లు నలుగురూ హేతువాద దృక్పథమున్న వాళ్లు. అందుకే వాళ్ళు నమ్మకపోగా నవ్వేశారు.

"దస్తగిరి చెప్పినప్పుడు మీలాగే నేనూ నమ్మలేదు. కానీ... రాత్రి స్వయంగా నా చెవులతో ఆ అందెల చప్పుడు ఆలకించాను. నాకంతా అయోమయంగా వుంది" ఆంజనేయులన్నాడు.

"సరే... రాత్రికి మనం ఆరుమందీ హాస్టల్ పైన పడుకుని ఆ అందెల చప్పుడేమిటో తేల్చుకుందాం" అన్నాడు రాజారం. మూర్తి, రవి, సూర్యం కూడా సరే అన్నారు. ఆంజనేయులూ దస్తగిరి అందుకు ఒప్పుకున్నారు. ఆనాటి రాత్రి ఆ ఆరుమందీ హాస్టల్ పైన ఓపెన్ ప్లేస్‌లో పరుపులు పరుచుకుని... పడుకుని చప్పుడు కోసం ఎదురు చూడసాగారు.

సరిగ్గా రెండు గంటలకి పది నిముషాలుంది. ఘల్... ఘల్... ఘల్... అదే చప్పుడు. ఆ చప్పుడు వేగంగా మెన్స్ హాస్టల్ వేపే తూర్పు దిక్కునుండి వస్తోంది. 'వింటున్నావా అందెల చప్పుడు?' అంటూ ఆంజనేయులు మోచేత్తో రాజారాంని పొడిచాడు. రాజారాం, రవి, మూర్తి, సూర్య నలుగురూ అయోమయంగా ఒకరి ముఖావ్కొకరు చూసుకోసాగారు.

తూర్పు దిక్కునుండి వచ్చిన ఆ చప్పుడు మెన్స్ హాస్టల్ని దాటి ఉమెన్స్ హాస్టల్ వైపు హఠాత్తుగా మలుపు తిరిగింది. రాజారం గబుక్కున పైకిలేచి పరుగు తీశాడు. "హేతువాదీ! భయంతో పారిపోతున్నావేమిటి?" చాలా వ్యంగ్యంగా అన్నాడు దస్తగిరి.

"భయంతో కాదు... ఆ చప్పుడేమిటో తెల్చుకోన డానికి ధయిర్యంగా వెళ్తున్నాను. ధయిర్యముంటే మీరు రండి" అని రాజారాం ఓ నిముషంలో హాస్టల్ పైనుండి దిగేసి... ఉమెన్స్ హాస్టల్ వేపు ఒంటరిగా బాణంలా దూసుకువెళ్లాడు. మిగిలిన అయిదు మందీ మెల్లగా దిగి... పది నిముషాల తర్వాత... ఉమెన్స్ హాస్టల్ దగ్గరున్న మెయిన్ రోడ్ మీద ఓ వ్యక్తితో మాట్లాడుతున్న రాజారాంను కలుసుకున్నారు వాళ్లు.

"ఇదిగో చూడరా దస్తగిరీ నీ ముద్దులదయ్యం గజ్జెల చప్పుడు" అంటూ, రాజారం పక్కనేవున్న రిక్షవాడి రిక్షాను చేత్తో ముందుకు తోశాడు. రిక్షా ఇరుసుకు కట్టిన గజ్జెలు ఘల్... ఘల్... మన్నాయి. "ఈ రిక్షావాడు రోజూ రాత్రి రెండు గంటలకు ఈ దారిలో తన ఇంటికి వెళ్తాడట" రాజారాం అలా చెప్పగానే అందరూ నవ్వేశారు.

*


యువతీ యువకులకు

శుభవార్త

ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక

ఆంధ్రప్రదేశ్ జేసిస్

టాలెంట్ కాంటెస్ట్

వివరాలు వచ్చేవారం